మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

03.05.2025
శనివారం Saturday
సంపుటి (Volume): 10
సంచిక (Issue) : 15
పేజీలు : 8
Pages : 8
Published from : Karimnagar


## గుజరాత్ ఘన విజయం
కీలక మ్యాచ్‌లో చేతులెత్తేసిన సన్ రైజర్స్



07

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ. నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



దోస్త్ ప్రవేశాలకు
## నోటిఫికేషన్ విడుదల
- నేటి నుంచి 21వరకు దరఖాస్తులు

02



## నత్తనడకన ఉప్పల్ ఫ్లైఓవర్
భూసేకరణలో ఆలస్యంతో పనుల్లో జాప్యం

అధికారులను మందలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

03

# రెండు నెలల ఆహారం సిద్ధం చేసుకోండి
### పాక్ ఆక్రమిత కాశ్మీర్ స్థానికులను పీఓకే యంత్రాంగం అప్రమత్తం




- యుద్ధం వస్తుందన్న భయంలో పాలకులు
- 13 నియోజకవర్గాల ప్రజలకు సూచనలు
- స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటు

**న్యూఢిల్లీ, జనతా న్యూస్:** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణ నెలకొన్న వేళ యుద్ధం తప్పదన్న ఆందోళన ఇరు దేశాల్లోనూ ఉంది. పాక్ ఇప్పటికే యుద్ధ సన్నద్ధతకు దిగింది. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు సూచనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఆహారం నిల్వ చేసుకోవాలంటూ స్థానికులను పీఓకే యంత్రాంగం అప్రమత్తం చేసింది. రెండు నెలలకు సరిపడా ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉన్న 13 నియోజకవర్గాల ప్రజలకు సూచనలు చేశాం అని చౌధ్రీ అన్వర్ ఉల్‌హక్ స్థానిక అసెంబ్లీలో శుక్రవారం వెల్లడించారు. అలాగే స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసింది.

మిగతా 2 లో

## ఏసీబీ కస్టడీకి మాజీ ఈఎన్‌సీ
- హరిరామ్ అవకతవకలపై కూపీ లాగనున్న అధికారులు






02



### తెలంగాణ మోడల్‌ను పరిగణనలోకి
# తీసుకోవాలి
### కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ సీడబ్ల్యూసీ తీర్మానం
#### జన గణనలో కుల గణనకు తెలంగాణ దేశానికే రోల్ మోడల్ : సీఎం రేవంత్

**కులగణన విషయంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ కి ఏఐసీసీ అగ్రనేతలు సహా పలు రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ పార్టీ నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన..**

**హైదరాబాద్, జనతా న్యూస్:** జన గణనలో కుల గణనకు తెలంగాణ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని అఖిల భారత కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయక మండలి అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసిందని సీఎం రేవంత్ తెలిపారు. నాలుగు గోడల మధ్య నలుగురి ఆలోచనలతో కాక మొత్తం పౌర సమాజం, తెలంగాణ మేధావులు, వివిధ కుల సంఘ నాయకులు, విద్యావేత్తల నుండి అత్యంత పారదర్శకంగా సలహాలు, సూచనలు స్వీకరించి శాస్త్రీయంగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టిన విషయాన్ని సీడబ్ల్యూసీ తన తీర్మానంలో ప్రస్తావించిందని అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని, ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియ విషయంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్ గా నిలవడం ఎంతో గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఇక అత్యద్భుతంగా, అత్యంత పారదర్శకంగా.. కుల గణన నిర్వహించి తెలంగాణ ప్రతిష్ఠను దేశ స్థాయిలో చాటిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మరొక్కసారి నా అభినందనలు అని రేవంత్ రాసుకొచ్చారు.

## బీసీ బిల్లు ఆమోదంపై హర్షం
- గవర్నర్‌కు కృతజ్ఞతలు • జిష్ణుదేవ్‌తో కాంగ్రెస్ నేతల భేటీ



02



## అమరావతి స్వప్నం సాకారం కాబోతోంది
- స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం
- 60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు
- అన్ని రంగాల్లో నగరంగా ఆవిర్భవిస్తుంది
- అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం

04



## సోనియా, రాహుల్‌కు షాక్
- నోటీసులు జారీ చేసిన ఢిల్లీ హైకోర్టు
- హెరాల్డ్ కేసులో కీలక పరిణామం

02


## కాంగ్రెస్ రంగు తేలిపోయింది



03

- ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం
- బీజేపీతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు
- హరీష్ సమక్షంలో బీజేపీ కార్యకర్తల చేరిక

పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ అధికారం లోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఇకపోతే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాన అభివృద్ధిని ఆ పార్టీ పూర్తిగా విస్మరించిందన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు.




02

## హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- 8న ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


## ఠారెత్తిస్తున్న ఎండలు



### బయటకు రావడానికే జంకు



03




## హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

### 8న ప్రారంభించనున్న సీఎం రేవంత్

**హైదరాబాద్, మే 2 :** హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

## దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్



**హైదరాబాద్, మే 2:** తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులకు దోస్త్ నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణ రెడ్డి , కళాశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన సంయుక్తంగా డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ దోస్త్ 2025-26 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీంతో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు మార్గం సుగమం కానుంది. ఈ సందర్భంగా చైర్మన్ బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి మూడు విడతల్లో అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల కోసం ఈ నెల 3వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తర్వాత, ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులను ఈ సమయంలో ఎంచుకోవచ్చు. మొదటి దశ సీట్ల కేటాయింపు మే 29న జరుగుతుంది. ఇక, మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 1057 డిగ్రీ కళాశాలలు ఉండగా, వీటిలో 987 కళాశాలలు దోస్త్ పరిధిలోకి వస్తాయి. మిగిలిన 70 కళాశాలలు ఈ ప్రక్రియలో పాల్గొనవు. ఈసారి ప్రవేశాల ప్రక్రియలో బకెట్ సిస్టమ్ ఉంటు-ందని చైర్మన్ తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయి. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో మొత్తం 4,67,456 సీట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## ఏసీబీ అదుపులో గొర్రెల స్కామ్ నిందితుడు

**హైదరాబాద్, మే 2:** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన గొర్రెల పంపిణీ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ1 నిందితుడు మొయినుద్దీన్‌ను శుక్రవారం ఉదయం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. గతంలో మొయినుద్దీన్‌పై పోలీసులు ఎల్‌వోసీ జారీ చేశారు. మొయినుద్దీన్ కొడుకు ఈక్రముద్దీన్ ఇద్దరి పాస్ పోర్టును అధికారులు సస్పెండ్ చేశారు. ఈ క్రమంలోనే మొయినుద్దీన్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

## ఓయూ పరిధిలో పరీక్షల తేదీలు ఖరారు

**హైదరాబాద్, మే 2:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (ఎండీహెచ్ఎం) నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్ లాగ్, ఇంప్రూవ్మెంట్ పరీక్షలను ఈనెల 14వ తేదీ నుంచి, బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ లో బ్యాక్లాగ్ పరీక్షలను ఈనెల 15వ తేదీ నుంచి, దూరవిద్య ద్వారా అందించే ఎంసీఏ, పీజీడీసీఏ, అడ్వాన్స్‌డ్ డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సుల మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్షలను ఈ నెల 15వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీన పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లోలో చూసుకోవాలని సూచించారు.

## మోసం కేసులో అఘోరి రిమాండ్

**షాద్‌నగర్, మే 2 :** సినీ నిర్మాత వద్ద డబ్బులు తీసుకొని మోసగించారనే ఫిర్యాదుపై అఘోరీ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసిన మోకిల పోలీసులు శుక్రవారం కేసు విచారణలో భాగంగా మరోమారు షాద్‌నగర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రవి ముందు ప్రవేశపెట్టారు. చేవేళ్ల కోర్టులో ప్రవేశపెట్టవెల్సి ఉండగా అక్కడి కోర్టు ఇంచార్జ్ న్యాయమూర్తిగా ఉన్న రవి.. షాద్‌నగర్ న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకోవడంతో మోకిల పోలీసులు షాద్‌నగర్ కోర్టులోని న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి రవి అఘోరీ శ్రీనివాస్‌కు మరో 14 రోజుల పాటు- రిమాండ్ విధించారు. దీంతో మోకిల పోలీసులు అఘోరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. అఘోరీతో మీడియా ప్రతినిధులు మాట్లాడేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

# రెండు నెలల ఆహారం సిద్ధం చేసుకోండి

మొదటి పేజీ తరువాయి

ఆహారం, ఔషధాలు, ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకు ఈ మొత్తాన్ని కేటాయించినట్లు- ఉల్‌హక్ తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే దొంగదెబ్బతో పీఓకేను తన నియంత్రణలోకి తీసుకున్న పాకిస్థాన్ ఆ ప్రాంత అభివృద్ధిని గాలికొదిలేసింది. ఇండియాపై విద్రోహ చర్యలకు పాల్పడేందుకు ఉపయోగపడే ప్రదేశంగానే పీఓకేను పాక్ చూస్తోంది. పీఓకే ప్రధానమంత్రి పీఠం అధిరోహించినవారు ఇస్లామాబాద్ సర్కారు చేతుల్లో కీలుబొమ్మగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా స్థానికుల హక్కులకు రక్షణ కరవవుతోంది. దివాళ అంచున ఉన్న పాకిస్థాన్‌ను స్థానిక తిరుగుబాట్లు, వరుస ఉగ్రదాడులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ భారత్ అనుకూలవాదం వినిపిస్తోంది. భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ ఇటీవల మాట్లాడుతూ.. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే..





భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

## పాక్ ప్రధాని యూట్యూబ్‌పైనా వేటు

**న్యూఢిల్లీ, మే 2:** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ సంబంధాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొన్న వేళ అనేక చర్యలు తీసుకుంటున్న భారత్ పలు పాక్ యూట్యూబ్ ఛానళ్లను నిషేధించింది.. ఆ ఘటన తర్వాత భారత ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ యూట్యూబ్ ఛానల్ స్ట్రీమింగ్‌ను మనదేశంలో నిలిపివేసింది. జాతీయ భద్రతకు సంబంధించి భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కంటెంట్ ప్రస్తుతం ఈ దేశంలో అందుబాటులో లేదని ఆ ఛానల్ క్లిక్ చేసిన వారికి ఒక సందేశం దర్శనమిస్తోంది. ఉద్రిక్తతలు భగ్గుమంటోన్న వేళ.. పాకిస్థాన్ కేంద్రంగా నిర్వహిస్తున్న పలు యూట్యూబ్ ఛానళ్ల ప్రసారాలు, సామాజిక మాధ్యమ ఖాతాలను భారత్‌లో నిలిపివేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పాక్ న్యూస్, ఎంటర్టైన్‌మెంట్ మీడియాకు చెందిన పలు ఛానళ్లపై వేటు పడింది. పాక్ మాజీ ఆటగాళ్లు షోయబ్ అక్తర్, బాసిత్ అలీ, షాహిద్ అఫ్రిది ఛానళ్లు కూడా అందులో ఉన్నాయి. ఆ దేశ రక్షణ మంత్రి ఎక్స్ ఖాతాను బ్లాక్ చేసింది. పాకిస్థాన్ క్రికెటర్స్ బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్, షహీన్ అఫ్రిదీ ఇన్‌స్టా ఖాతాలను తాజాగా సస్పెండ్ అయ్యాయి. పాకిస్థాన్ జావెలియన్ త్రోయర్, ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత అర్షద్ నదీమ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను ఇప్పటికే బ్లాక్ చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత చట్టపరమైన చర్యల్లో భాగంగా భారత్‌లో అతని ఖాతాను నిలిపివేశారు. భారత్‌లో నదీమ్ ఖాతా అందుబాటులో లేదు. ఖాతాలోని సమాచారాన్ని నియంత్రించాలన్న చట్టపరమైన అభ్యర్థనను పాటిస్తున్నామని భారత్‌లో నదీమ్ ఇన్‌స్టా ఖాతా తెరిచిన వాళ్లకు ఈ సందేశం కనిపిస్తోంది.



## గవర్నర్‌తో కాంగ్రెస్ నేతల భేటీ

**హైదరాబాద్, మే 2 :** కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లుబిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటు-ంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు- ఉభయ సభలు ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

## ఏసీబీ కస్టడీకి మాజీ ఈఎన్‌సీ హరిరామ్



**హైదరాబాద్, మే 2:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవకతవకల కేసులో చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఈఎన్‌సీ భూక్య హరిరామ్‌ను ఏసీబీ అధికారులు ఐదు రోజుల కస్టడీకి తీసుకున్నారు. ఈ నెల 6వ తేదీ వరకు హరి రామ్‌ను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో హరి రామ్ కీలకంగా వ్యవహరించారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాలేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ చీఫ్ ఈఎన్‌సీ హరి రామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిసిన అనంతరం ఆయనను పోలీసులు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించారు. సుమారు రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు- ఏసీబీ అధికారులు గుర్తించారు. హరి రామ్ ఇంటితోపాటు- ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏకకాలంలో 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. గజ్వేల్‌లో భారీగా అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. మార్కుర్‌లో 28 ఎకరాల భూమి, కొండాపూర్ షేక్‌పేట్, శ్రీనగర్, మాదాపూర్ ప్రాంతాల్లో ఖరీదైన ఫ్లాట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో హరిరామ్ ఇల్లు, జలసౌధ కార్యాలయం, హరిరామ్ బంధువులు, స్నేహితులకు సంబంధించిన ఇళ్లు సహా 14 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ సోదాల్లో ఏసీబీ అధికారులు కళ్లుచెదిరే ఆస్తులను గుర్తించారు. ఏసీబీ ప్రకటన ప్రకారం.. హరిరామ్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న మర్కూక్ మండలంలోనే 28 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వాణిజ్య స్థలం ఉంది. అంతేకాక, హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్‌లో విల్లాలు, మాదాపూర్, శ్రీనగర్‌కాలనీ, నార్సింగ్‌లో ఫ్లాట్లు- ఉన్నాయి. పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు కూడా ఉన్నాయి.

## సోనియా, రాహుల్‌కు షాక్

**న్యూఢిల్లీ, మే 2:** నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు నోటీసులు పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు సమాధానం ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషిట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు.కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీ-సులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఛార్జిషీట్‌పై న్యాయబద్ధమైన విచారణ జరిగే సమయంలో ఎప్పుడైనా అవతలి పక్షంవారు తమ వాదనలు వినిపించే హక్కు ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు. దీనిపై తదుపరి విచారణను మే8కి వాయిదా వేస్తున్నట్లు- పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ (ఊ÷ఎస-ıపıష ఉసı-షుసశషı).. అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ(÷ఎశ ఏశర), రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఆస్తులున్న ప్రాంతాల్లో (దిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించింది. కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు- ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లెయింట్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.

# కాంగ్రెస్ రంగు తేలిపోయింది

**సంగారెడ్డి, మే 2:** పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్షం ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఇకపోతే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలం గాణను పూర్తిగా విస్మరించిందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాన అభివృద్దిని ఆ పార్టీ పూర్తిగా విస్మరించిందన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుందని హరీశ్ రావు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. సంగమేశ్వర ప్రాజెక్టు పూ-ర్తయితే జిల్లా మొత్తం సాగు నీటితో సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. బసవేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడానికి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాగు, సాగు నీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీఆర్ఎస్ ఉన్నపుడు వచ్చిన నీళ్ళు ఇప్పుడు ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవారిలో మాజీ ఎంపీటీ-సీ దేశీటి పటేల్, రవి కుమార్, మాజీ సర్పంచ్ తుకారాం, భాస్కరం, సంగశీటి, సంజీవ్, అమృత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## యూఎస్ వీసా కోసం
# కాన్సులేట్‌కు కేసీఆర్

**హైదరాబాద్, మే 2 :** యూఎస వీసా కోసం మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు. అమెరికా వీసా కోసం కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారని సన్నిహితులు తెలిపారు. ఇప్పటికే సికింద్రాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయంలో పాస్‌పోర్ట్ రెన్యువల్ కోసం పత్రాలు సమర్పించారు.. ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి నేరుగా అమెరికన్ కాన్సులేట్ కి చేరుకున్న కేసీఆర్‌తో పాటు జోగినపల్లి సంతోష్, జీవన్ రెడ్డి ఉన్నారు.. ఈ ఏడాది ఫిబ్రవరి 19 కేసీఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయానికి వచ్చిన విషయం తెలిసిందే. పాస్ పోర్ట్ రెన్యువల్ కోసం ఆయన కార్యాలయానికి వచ్చారు. ఆయన తన డిప్లమాటిక్ పాస్‌పోర్ట్ ను సబ్మిట్ చేసి సాధారణ పాస్‌పోర్ట్‌ను తీసుకున్నారు. ఇప్పుడుగచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు. అమెరికాకు కేసీఆర్ దరఖాస్తు చేశారని సమాచారం.

## బయ్యారంలో ఈదుగాలులకు
# నేలకొరిగిన చెట్లు

### మామిడి పంట నేలరాలడంతో రైతన్నల ఆవేదన



ఖమ్మం, మే 2: ఈదురు గాలులతో కూడిన వర్షం బయ్యారంలో శుక్రవారం తెల్లవారుజామున బీభత్సాన్ని సృష్టించింది. రెండు గంటల పాటు ఈదురు గాలులు, రాళ్లతో కురిసిన వర్షం ప్రజలను అతలాకుతలం చేసింది. గాలుల కారణంగా మండలంలోని కొత్తపేట, బయ్యారం, బాలాజీ పేట, వెంకట్రాంపురం, జగ్గు తండా, బంజర తండా, నామలపాడు, నర్సాతండా ఉప్పలపాడు, మిర్యాల పెంట కంబాలపల్లి, కాచనపల్లివంటి గ్రామాల్లో పెద్ద పెద్ద చెట్లు నేలకొరిగాయి. పలు గ్రామాల్లో ఇండ్లపై కప్పులు , రేకులు గాలికి కొట్టుకుపోయాయి. ఇల్లందు- మహబూబాబాద్ జాతీయ రహదారి బయ్యారం శివారులో చెట్టు- రహదారిపై పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొత్తపేట, ఉప్పలపాడు, బయ్యారం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లింది. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతోనే నష్టపోయామని రైతులు వాపోయారు. ధాన్యం భద్రపరచుకునేందుకు పట్టాలు కప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన చెందారు. విపరీతమైన గాలి కారణంగా మామిడికాయలు రాలిపోవడంతో కౌలు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రంగాపురం ముత్యాలమ్మ ఆలయం వద్ద ఉన్న 150 ఏళ్ల మర్రి వృక్షం వేర్లతో సహా కూలిపోగా, బయ్యారంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న పురాతన మర్రిచెట్టు- కొమ్మలు విరిగిపడ్డాయి. పలుచోట్ల స్తంభాలు, వైర్లు విరిగిపోవడంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. విద్యుత్ పునరుద్ధరణకు ట్రాన్స్‌కో సిబ్బంది మరమ్మతులు ప్రారంభించారు. వర్షం కారణంగా జరిగిన నష్టాన్ని తహసిల్దార్ విజయ, సీఐ రవికుమార్, ఎస్ఐ తిరుపతి పర్యవేక్షించారు.




# కులగణన సర్వేలో రేవంత్ విజయం సాధించారు

### దీనిని జీర్ణించుకోలేకే కిషన్ రెడ్డి విమర్శలు: జగ్గారెడ్డి

**హైదరాబాద్, మే 2 :** కులగణన విషయంలో తెలంగాణ బీజేపీ నేతలకు నిద్ర పట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగిన చర్చలో బీజేపీ, సీపీఐ, బీఆర్ఎస్ కూడా పాల్గొన్నట్లు- తెలిపారు. క్షేత్ర స్థాయికి సర్వే వెళ్ళిందని.. కిషన్ రెడ్డి ఈ విషయం తెలుసుకోవాలన్నారు. ఇంటింటికి అధికారులు వెళ్లి సర్వే చేశారన్నారు. కుల గణనపై కిషన్ రెడ్డి విమర్శలపై స్పందిస్తూ..దీనిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కులగణనలో రేవంత్ సక్సెస్ అయ్యాడు కాబట్టి డైవర్ట్ చేసి బురద జల్లే ప్రయత్నం చేయకండన్నారు. 100 శాతం సర్వే సక్సెస్ ఫుల్ గా జరిగిందని.. గవర్నర్ కూడా ఆమోదముద్ర వేశారన్నారు. అంటే సర్వే సరిగా జరిగింది అనే కదా..? అని అన్నారు. సర్వే జరిగిన నెల రోజుకు కిషన్ రెడ్డి తెలంగాణలో లేరని అనుకుంటా అన్నారు. అందుకే ఆయనకు కుల గణన మీద పూర్తిస్థాయిలో అవగాహన లేదని జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో మీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని.. వాళ్ళు కూడా మద్దతు ఇచ్చినట్లు- తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యేల మీద కూడా అనుమానం ఉందా..? అని ప్రశ్నించారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ కోసం మళ్ళీ సమయం పొడిగించారు కదా..? అన్నారు. కిషన్ రెడ్డి మాటలు నమ్మకండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కిషన్ రెడ్డికి సెంట్రల్ పార్టీ మొట్టికాయలు వేసిందని.. అందుకే ఈ మధ్య తరచూ ప్రకటనలు ఇస్తున్నారన్నారు. కేంద్రం నిర్ణయం తీసుకునే సమయంలో ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. రాజకీయ విమర్శలు మానుకోండన్నారు.

# నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

### భూసేకరణలో ఆలస్యంతో పనుల్లో జాప్యం

### అధికారులను మందలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్, మే 2:** ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ పక్రియలో ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రాధాన్యతతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూమి సేకరణలో ఆలస్యం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. లక్షలాది ప్రయాణికుల రాకపోకలకు ఉపయోగపడే ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న పైవంతెన కోసం భూమి సేకరణ పక్రియలో జాప్యం అవుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ప్రాజెక్టు వేగవంతంగా పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు రూ. 400 కోట్ల వ్యయంతో నిర్మితమైన అంబర్‌పేట ÷-లఫ్లైఓవర్‌ను మే 5న కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వంతెన కింద రోడ్డుపై ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు- చేయాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా.. మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ అని.. అభివృద్ధి అంటే కేవలం హై-టె-క్ సిటీ- కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఓల్డ్ సిటీ-, గౌలిగూడ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని తెలిపారు. నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వంటి సమస్యలు బస్తీల్లో రొటీన్ అయ్యాయన్నారు.నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్స్, రీస్టోరేషన్ తక్షణ చర్యలు అవసరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైటెక్ సిటీతో పాటు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మెట్రో రైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్‌ను విస్తరించాలన్నారు. సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పంపించాలన్నారు.

# గంగా ఎక్స్‌ప్రెస్ హైవేపై యుద్ధ విమానాల ల్యాండింగ్ డ్రిల్



**లక్నో, మే 2 :** యుద్ధవిమానాలు పగటి వేళలలోనే కాకుండా, రాత్రి వేళ్లల్లోనూ ఇక్కడ దిగేందుకు వీలుగా షాజహాన్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించారు. ఇంతవరకూ, ఇదేతరహా అత్యవసర ల్యాండింగ్ డ్రిల్స్‌ను లక్నో-ఆగ్రా, పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేలలో నిర్వహించారు. భారత వాయిసేన యుద్ధ విమానాలు అత్యవసర పరిస్థితుల్లో ల్యాండింగ్, టేకాఫ్ తీసుకునేందుకు అవసరమైన డ్రిల్స్ శుక్రవారంనాడిక్కడ ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌పై ఉన్న దాదాపు 3.5 కిలోమీటర్ల స్ట్రిప్‌పై ఈ డ్రిల్స్ చేపట్టారు. దేశ రక్షణ సన్నద్ధతల్లో భాగంగా ఇదొక మైలురాయిగా చెప్పవచ్చు.

# తారెత్తిస్తున్న ఎండలు

### బయటకు రావడానికే జంకు



**నిజామాబాద్, మే 2 :** జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం ఎనిమిది దాటితేనే ఎండలు భగ్గుమంటున్నాయి.. నాలుగు రోజులుగా భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు.. పది దాటితే బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. దీంతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ ప్రధాన రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. మున్ముందు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. రోజంతా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో సాయంత్రం 6 గంటల వరకు వేడి గాలులు వీస్తున్నాయి. సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ముఖ్యంగా వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుండడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్నాయి. అనునిత్యం రద్దీగా ఉండే టవర్‌సర్కిల్‌తో పాటు, ఇతర ప్రాంతాలు వెలవెలబోతున్నాయి.





# అమరావతి అద్భుత నగరం కావాలి!

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగాకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లూ కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఎపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడింది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఎపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్ధిలో పెనవేసుకు పోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది. విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారుతాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్యా, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టి పోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఎపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్÷-కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది. అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్క్‌లు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదు-పాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు. తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఎపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతందనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.

# కాశ్మీర్‌లో విస్మృత గాలింపు చర్యలు

## ముస్తాక్ ఇంట్లో విరివిగా సోదాలు

**శ్రీనగర్, మే 2 :** పహల్గాం దాడి తర్వాత కశ్మీర్‌లో భద్రతా దళాలు గాలింపు చర్యలను వేగవంతం చేశాయి. ఇప్పటికే తప్పించుకున్న నలుగురు ముష్కరుల కోసం గాలింపు చేపట్టిన బలగాలు, వారి మూలాలను ఆరా తీస్తున్నాయి. తాజాగా ఐసీ 814 విమానాన్ని హైజాక్ చేసిన అల్ ఉమర్ ముజాహిద్దీన్ చీఫ్ ముష్తాక్ అహ్మద్ జర్గర్‌ను ఉగ్రవాదులు విడిపించిన నేపథ్యంలో అతని ఇంట్లోను భద్రతా దళాలు సోదాలు చేశాయి. ప్రస్తుతం అతడు పాకిస్థాన్‌లో ఉంటున్నాడు. కీలక ఆధారాల కోసం సోదాలు చేపట్టారు. గత వారం 60 ఇళ్లపై ఎన్ఐఏ బృందాలు దాడులు నిర్వహించాయి. ఈసందర్భంగా మె-ంత్తం ఇప్పటివరకు 1900 మందిని ప్రశ్నించాయి. పహల్గాం దాడికి సంబంధించి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసేందుకు ఎన్ఐఏ అత్యాధునిక విధానాలు వినియోగిస్తోంది. శాటిలైట్ ఇమేజ్‌లు, డ్రోన్ దృశ్యాలు, బాధితులు, గుర్రపు స్వారీ ఆపరేటర్ల నుంచి సమాచారం సేకరిస్తోంది. దీంతోపాటు- దాడి జరిగిన ప్రదేశాన్ని



హైరిజల్యూషన్ 3డీ మోడల్‌ను కూడా తయారుచేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈ మోడల్ దర్యాప్తును కోర్టులో విచారణకు ఉపయోగించనుంది. ఘటనా స్థలం నుంచి ఇప్పటివరకు 40 ఖాళీ తూటాలను దర్యాప్తు బృందాలు స్వాధీనం చేసుకొన్నాయి. అంతేకాదు.. మొబైల్ టవర్స్ నుంచి పాత డేటాను మొత్తం దర్యాప్తు బృందాలు వెలికితీస్తున్నాయి. బైసరన్ లోయలో పర్యాటకులను హత్య చేయాలన్న పథకాన్ని ప్రాథమికంగా లష్కరే తోయిబా రూపొందించిందని జాతీయ దర్యాప్తు సంస్థ ప్రాథమికంగా నిర్ధరణకు వచ్చింది. దీనికి ఐఎస్ఐ ఆపరేటివ్‌లు సాయం చేయగా.. దీనికి పాక్‌లోని లష్కరే ప్రధాన కార్యాలయంలో తుదిరూపు వచ్చింది. ఈ మొత్తం దాడికి లష్కరే ఉగ్రవాది హషీమ్ ముసా, అలీభాయ్‌లు కేంద్రంగా నిలిచినట్లు అంచనా వేసింది. వీరిద్దరూ పాక్ జాతీయులే. ఈ ఉగ్రవాదులకు 2024లో జరిగిన గగనగర్ ఉగ్రదాడితో సంబంధం ఉందని దర్యాప్తు బృందాలు బలంగా విశ్వసిస్తున్నాయి. అయితే వీరు చీనాబ్ లోయ వైపు నుంచి వచ్చి ఉండనందున, అటువైపు వెళ్లి ఉండకపోవచ్చని భావిస్తున్నాయి. ఇకపోతే ?వరుసగా 8వ రోజు కూడా పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. అంతర్జాతీయ సరిహద్దుల వెంట కాల్పులు జరిపింది. వీటిని భారత్ బలంగా తిప్పికొట్టింది. దీంతోపాటు సరిహద్దుల వెంట ఉన్న బంకర్లను శుభ్రం చేసి.. స్థానికులు ఆశ్రయం పొందేందుకు వీలుగా సిద్ధం చేస్తున్నారు.

# పాక్ గగనతలం మూసివేత

## ఎయిరిండియాకు భారీ నష్టాలు




న్యూఢిల్లీ, మే 2: పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్థాన్-భారత్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న క్రమంలో పాక్ గగనతలం మూసివేతతతో ఎయిరిండియాకు భారీగా నష్టాలు వస్తున్నాయి. పాకిస్థాన్‌పై భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలను నిలిపివేసింది. అనంతరం పాకిస్థాన్ వీసాలను రద్దు చేసింది. అంతేకాకుండా అటారీ సరిహద్దు మూసివేసింది. దీనికి బుదులగా పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. తమ వైపు విమానాలు రాకుండా అడ్డుకుంది. అయితే దీని కారణంగా ఎయిరిండియా భారీ నష్టాలను ఎదుర్కొంది. పాక్ గగనతలం ఏడాది పాటు మూసివేతతో ఎయిరిండియా సంస్థకు రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లనుందని జాతీయవార్తా సంస్థ వెల్లడించింది. ఎయిరిండియా సహా ఇండిగో, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలు తాజాగా సూచనలు, సలహాలను పౌర వైమానిక శాఖకు తెలియజేశాయి. ఈ నేపథ్యంలో వీటిని పరిశీలించి తగిన పరిష్కారం వెతికే పనిలో ఆ శాఖ నిమగ్నమైంది. ఏడాది పాటు పాక్ గగనతలం మూసివేస్తే సుమారు 600 మిలియన్ డాలర్లు అంటే రూ.5 వేల కోట్ల నష్టం వాటిల్లుతుందని ఎయిరిండియా పేర్కొంది. ఈ నేపథ్యంలో వైమానిక సంస్థ పలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిపెట్టాయి. ప్రస్తుతం దేశంలో ఎయిరిండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, స్పైస్‌జెట్, ఆకాశా ఎయిర్ అంతర్జాతీయ సర్వీసులను నడుపుతున్నాయి. వైమానిక సంస్థలకు వారానికి రూ.77 కోట్ల అదనపు భారం పడొచ్చని అంచనా వేస్తున్నారు. ఇక భారత్ కూడా గత బుధవారం నుంచి పాకిస్థాన్ విమానాలకు మే 23వ తేదీ వరకు గగనతలం మూసివేసింది. ప్రస్తుతం రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.



# ఉగ్రవాదులకు ఊతమిస్తున్నది నిజమే

## రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ వ్యాఖ్యలకు భుట్టో సమర్థన

**ఇస్లామాబాద్, మే 2 :** పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషించింది నిజమేనంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇవ్వడం, నిధులు సమకూర్చడంలో పాకిస్తాన్ ప్రమేయం ఉందంటూ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై స్పందిం చిన భుట్టో ఈమేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ చరిత్ర తీవ్రవాదంతో ముడిపడి ఉందన్నది నిజమేనని అన్నారు. దాని ఫలితంగా దేశం నష్టపోయిందని.. ఆ తర్వాత పలు సంస్కరణలు చేపట్టామని భుట్టో అన్నారు. పాకిస్తాన్ కు ఉగ్రవాదంతో సంబంధాలు ఉన్నాయన్నది రహస్యంగా భావించట్లేదని.. ఉగ్రదానికి మద్దతు ఇవ్వడం ద్వారా పాకిస్తాన్ తీవ్రంగా నష్టపోయిందని అన్నారు భుట్టో. ఉగ్రవాదం తాలూకు ప్రభావాన్ని ఇప్పటికీ అనుభవిస్తున్నామని అన్నారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకున్నామని.. ఫలితంగా సంస్కరణలు చేపట్టామని అన్నారు. ప్రస్తుతం పాకిస్తాన్ శాంతి కోరుకుంటు-ందని.. భారత్ రెచ్చగొడితే యుద్ధానికి సిద్ధమేనని అన్నారు భుట్టో. పాకిస్తాన్ శాంతియుత దేశమని, ఇస్లాం శాంతియుత మతమని అన్నారు భుట్టో... తాము యుద్ధం కోరుకోవడం లేదని.. కానీ ఎవరైనా సింధుపై దాడి చేస్తే, వారు యుద్ధానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. మేము యుద్ధ ఢంకా మోగించము కానీ.. రెచ్చగొడితె మాత్రం పాకిస్తాన్ గర్జన భయంకరంగా ఉంటుందని అన్నారు.

# అమరావతి స్వప్నం సాకారం కాబోతోంది

- స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం
- 60వేలకోట్ల పనులకు శంకుస్థపానలు
- అన్ని రంగాల్లో నగరంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
- అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం




**అమరావతి,మే2 :** ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్‌ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు.అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది. దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు.

## ఎల్ఎండి ఎస్ఐగా క్రాంతి కుమార్



తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ప్రొబేషనరీ ఎస్ఐగా శిక్షణ పొందిన క్రాంతి కుమార్ నెల రోజుల పాటు ఎల్ఎండి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్గా బాధ్యతలు నిర్వహించనున్నారు. పీఎస్ఐ క్రాంతి కుమార్ కు ఎల్ఎండి ఎస్సైగా ఉన్న వివేక్ నెలరోజుల పాటు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. నెల రోజుల అనంతరం తిరిగి ఎల్ఎండి ఎస్ఐగా వివేక్ బాధ్యతలు చేపడతారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తిమ్మాపూర్ సీఐ ని పిఎస్ఐ క్రాంతికుమార్ కలిసి బొకే ను అందించారు.

## జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన మానసకు... పద్మశాలి సంఘం సభ్యుల సన్మానం



హుజూరాబాద్, మే 02 జనతా న్యూస్: హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామానికి చెందిన బత్తుల మానస ఇటీవల జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కాగా శుక్రవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో 120 మంది అభ్యర్థులు తుది ఇంటర్వ్యూలో పాల్గొనగా, మానస 13వ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ.. మానస జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం అభినందనీయమని, ఆమె పేదరికంని జయించిందని, అంకితభావంతో చదివి అనుకున్నది సాధించిందని అన్నారు. నిరుపేద విద్యార్థులు మానసను ఆదర్శంగా తీసుకోవాలని, ఏకాగ్రతతో అంకితభావంతో కృషి చేస్తే సాధించలేనిది ఏమీ లేదని మానస నిరూపించిందని ఆయన అన్నారు. మానస న్యాయ శాఖలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పేదలకు న్యాయాన్ని మరింత చేరువయ్యేలా కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, బీసీ నాయకులు ఇప్పకాయల సాగర్, కూరపాటి రామచంద్రం, సంగెం శ్రీనివాస్, వడ్డేపల్లి యాదగిరి , వెంకట్, వేముల శ్రీహరి, ఇప్పలపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే తో బహుముఖ లాభాలు

**హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య**

**హుజురాబాద్లో ప్రారంభమైన వేసవి ప్రత్యేక కరాటే శిక్షణ తరగతులు**



హుజురాబాద్, మే 2 జనతా న్యూస్: విద్యార్థులు కరాటే నేర్చుకోవడం ద్వారా బహుముఖ లాభాలు ఉన్నాయని హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కే సమ్మయ్య అన్నారు. గ్లోబల్ షోటో కాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో.. హుజురాబాద్ పట్టణంలో వేసవి ప్రత్యేక కరాటే శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ పర్యవేక్షణలో ఈ తరగతులు స్థానిక న్యూ కాకతీయ మోడల్ స్కూల్లో ప్రతిరోజు సాయంత్రం జరుగుతాయి. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో ఆటల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు కరాటే ఒక చక్కని ప్రత్యామ్నాయమని అన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలకు ఆరోగ్యం, శారీరక దృఢత్వం తో పాటు క్రమశిక్షణ అలవడుతుందని ఆయన తెలిపారు. అలాగే చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ పెంచడానికి కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆత్మరక్షణకు కూడా భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కరాటే ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు ఒక మంచి మార్గం ఏర్పడుతుందని అన్నారు. కరాటే శిక్షకుడు ఎస్కే జలీల్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. చదువుతోపాటు మనసు యొక్క ఏకాగ్రత, శారీరక దృఢత్వం మరియు స్వీయ రక్షణకు కరాటే ఒక ముఖ్యమైన సాధనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్సై వినోద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, ఏఎంసి మాజీ డైరెక్టర్ మొహమ్మద్ కాలిక్ హుస్సేన్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య, మైనార్టీ సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు కరాటేలో ఉచిత శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ను పలువురు అభినందించారు.

## కులగణన చారిత్రక నిర్ణయం

**బిజెపి నాయకులు బుర్ర మల్లేశం గౌడ్.**



జనత న్యూస్ బెజ్జంకి : కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న కుల గణన చారిత్రక నిర్ణయం అని ఇది దేశ ప్రజలకు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో ఉపయోగపడుతుందని బిజెపి సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ బుర్ర మల్లేశం గౌడ్ శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలో బిజెపి శ్రేణులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సందర్భంలో ఆయన మాట్లాడుతూ, దేశ ప్రధాని దేశ ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఈ జనాభా లెక్కింపు మరియు కుల గణన ద్వారా అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సంఘ రవి, రామచంద్రం, దొమ్మాటి రాములు, సాన వేణు, దారం సతీష్ రెడ్డి, దొడ్ల ప్రశాంత్, బుర్ర కిషన్, బండిపెల్లి శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకురాలు బండిపెల్లి సునీత, పులి శ్రీకాంత్, ఒగ్గు కనకయ్య, నేతి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువయ్యేందుకే ఎమ్మెల్యే ఆన్ వీల్స్

**సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయం**

**-ప్రజా సేవకే పునరంకితం**

**-నుస్తులాపూర్ లో ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ కవ్వంపల్లి**



తిమ్మాపూర్, జనతా న్యూస్ : ప్రజాజీవితంలో కొనసాగుతున్నంత వరకూ ప్రజా సేవకు పాటుపడుతూనే ఉంటానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో గురువారం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ వినూత్న కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రజల చెంతకు వెళ్లి ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించాలనే తలంపుతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజా సేవకు పునరంకితమవుతానని పునరుద్ఘాటించారు. ఇది ఆరంభ శూరత్వం ఎంతమాత్రం కాబోదని తేల్చి చెప్పారు. ప్రజా సేవ చేయమని ప్రజలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, వారి సేవలోనే తరిస్తానని, ఎమ్మెల్యే అంటే ఎంజాయ్ చేయడం కాదని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. సమస్యలు చెప్పుకోవడానికి వ్యయ ప్రయాసలకోర్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఇక ముందు ఉండబోదన్నారు. వారానికి మూడు రోజులపాటు అధికారుల బృందంతో ఆయా గ్రామాల ప్రజల వద్దకు వెళతామని, అధికారుల సమక్షంలోని వారి సమస్య తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. క్యాంపు కార్యాలయం చుట్టూ తిరగడం వల్ల ఇబ్బందులు పడుతున్న వారికే కాకుండా అసలే క్యాంపు కార్యాలయానికి రాలేని ప్రజలకు, నిరుపేదలకు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం వారి చింతలు తీరుస్తుందనే ధీమా ఆయన వ్యక్తం చేశారు. గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబా ఫూల్ గురుకుల పాఠశాల పాఠశాల దుస్థితిపై ఓ యువకుడు, చావుబతుకుల్లో ఉన్న తండ్రిని బతికించుకునేందుకు ఎల్వోసీ ఇప్పించమని ఓ తనయుడు పంపించిన మెస్సేజీలే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం రూపకల్పనకు ప్రేరణనిచ్చాయని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమస్యల సత్వర పరిష్కారానికి సాంకేతికతను జోడిస్తామని ఆయన చెప్పారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి అక్కడే సమస్యలు పరిష్కరించడం గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. వినూత్నమైన ఈ కార్యక్రమం ద్వారా 90 శాతం మేరకు



సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల మధ్యనే సమస్యలు పరిష్కరిస్తున్నందున ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి అవకాశాలు మెండుగా ఉన్న ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఇతర ఎమ్మెల్యేలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు.

ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా

యాప్ లో నమోదైన ప్రతి సమస్యపై స్పందిస్తూ పక్కాగా వాటి పరిష్కారానికి పాటుపడతామన్నారు. యాప్ ద్వారా నమోదైన సమస్యలను కేటగిరి వారీగా విభజించి పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు సేవ చేయడం తమకు కొత్తేమీ కాదని, అప్పుడూ చేశామని, ఇప్పుడూ చేస్తూనే ఉంటామని, ప్రజల మధ్యనే ఉంటూ వారి కోసం సదా పని చేస్తూనే ఉంటామని ఆమె పేర్కొన్నారు. గతంలో గడప గడపకు కవ్వంపల్లి, పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమాల ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రజలకు చేరువ అయ్యారని, ఇతర పార్టీల వారు తమ కార్యక్రమాలను అనుసరిస్తూ వేరే పేర్లతో ప్రజల ముందుకు వెళ్లారని, ఇప్పుడు కూడా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని కూడా ఆదర్శంగా తీసుకుని అనుకరించే అవకాశం లేకపోలేదని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రారంభ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. అధికారుల బృందంలో తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్, పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, గృహనిర్మాణశాఖ డీఈ గంగాధర్, పంచాయతీ రాజ్ డీఈఈ మంజులత భార్గవి, ఏఈ సురేందర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక,మండల పంచాయతీ అధికారి సురేందర్, ఏపీవో రాజు, డెప్యూటీ తహసీల్దార్ రాకేశ్,పశువైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ కార్తీక్, ఏవోలు సురేందర్ తదితరులు ఉన్నారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, మానకొండూర్, బెజ్జంకి ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మరి ఓదెల యాదవ్ పులి కృష్ణ, ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పొన్నాల చిరంజీవి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, సిరిగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు,డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేశ్,మాచర్ల అంజయ్య, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, కనకం అశోక్, మడుపు ప్రేమ్ కుమార్, మాడ తిరుపతిరెడ్డి, సాయిరి దేవయ్య,నాంపల్లి తిరుపతి, మొలంగూరు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## విశ్వంలోనే మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి....

**ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానంలో మీడియా రంగం, పాత్రికేయులు....**

**సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం..**

**తెలంగాణప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నాసత్యనారాయణరెడ్డి.**



కరీంనగర్, జనతా న్యూస్: ముల్లోకాలు సంచరించి లోకకళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేసిన మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి అని తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాచార భారతి

కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో దేవర్షి నారద జయంతి (జర్నలిస్ట్ దినోత్సవం) వేడుకను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారద మహర్షి విశ్వంలోని అన్ని లోకాలు సంచరించి అక్కడి మాటలు ఇక్కడా, ఇక్కడి మాటలు అక్కడ చేరవేయడమే ప్రవృత్తిగా ధర్మరక్షణ, సమాజ సంక్షేమం , లోక కళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేశారని పేర్కొన్నారు. విశ్వమంతట సమాచారాన్ని ప్రసారం చేసిన మొట్టమొదటి కమ్యూనికేటర్ , దివ్య జర్నలిస్ట్ నారద మహర్షి యేనన్నారు. నారద మహర్షిని మొట్టమొదటి పాత్రికేయుడుగా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం నారద జయంతిని ప్రపంచ పాత్రికేయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సమాచార భారతి ఆధ్వర్యంలో నారద మహర్షి యొక్క ప్రాముఖ్యత, పాత్రికేయ రంగం యొక్క పాత్ర, జాతీయవాద అవగాహన గురించి తెలియజేయడానికి ప్రతి ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ నిర్మాణంలో పత్రికా రంగానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజాస్వామ్యంలో మీడియా రంగానికి నాలుగో స్తంభం అనే ఒక విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానం మీడియా రంగం , పాత్రికేయులకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా పత్రికా రంగంలో పని చేసేవారు సమాజ బాధ్యత, జాతీయ భావాలు కలిగి ఉండడం అత్యంత అవసరమని చెప్పారు. వృత్తి నిబద్ధతతో, ఆత్మవిశ్వాసంతో పని చేసే పాత్రికేయుల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. వేగంగా మార్పు చెందుతున్న ప్రస్తుత మీడియా రంగంలో సామాజిక విలువలు, విశ్వాసం, నిబద్ధత తో ఉన్న పాత్రికేయులకు సమాచార వ్యవస్థలకు సంస్థలకు, దేశ హితం కోరే వార్తలకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. నిరంతరం లోకసంచారం చేస్తూ ఆయా ప్రాంత విశేషాలను అందరికీ తెలుపుతూ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి ఎవరి ద్వారా పరిష్కరించవచ్చు వాళ్ళ దృష్టికి తీసుకు వెళ్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపిన దేవర్షి నారదుడి లాగే సమాజ హితం కోసం నేటి పాత్రికేయులు పనిచేసి, మీడియా శక్తిని చాటి చెప్పాలన్నారు. సత్యం, కచ్చితత్వం, నిస్పాక్షికత అనేవి జర్నలిజం నీతికి మూల స్తంభాలుగా నిలుస్తాయన్నారు. ఆ దిశలో సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయ రంగాన్ని సేవా మార్గంగా ఎంచుకొని తమ రచనలు, వ్యాఖ్యానాల ద్వారా ప్రజల్లో , సమాజంలో చైతన్యం కోసం నిత్యం కృషి చేస్తున్న పాత్రికేయులు చరిత్రలో నిలిచిపోతారన్నారు. సమాజ హితం కోసం చేసే రచనలు పెరగాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో కీలకపాత్ర సమాచార రంగానిదేనిని , అలాంటి సమాచార వ్యవస్థలో పనిచేస్తున్న పాత్రికేయులందరూ గొప్ప వారన్నారు. ఇట్టి సమావేశంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు పాక సత్యనారాయణ, తడగొప్పుల శంకరయ్య , గీకూరి శ్రీనివాస్, సమాచార భారతి బాధ్యులు వేణుగోపాల్ , విమల్, పైడిపల్లి శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్ నాతోపాటు కరీంనగర్ జిల్లా వివిధ పత్రికల రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా , యూట్యూబ్ స్టాఫ్ రిపోర్టర్లు , కెమెరామెన్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల్ కార్ వెంకటేష్**



హుజురాబాద్ మే 2 జనతా న్యూస్: గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులు క్రీడల్లో రాణించాలని పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల్కార్ వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులకు హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో 30 రోజుల క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారని, ఎలుకతుర్తి మండలం జగన్నాథపూర్ గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులను కూడా శిక్షణ శిబిరంలో చేర్చినట్టు ఆయన తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల క్రీడలతో పాటు జిమ్నాస్టిక్స్ లో శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో శిక్షణ పొందేందుకు ఎంతో ఆసక్తిగా ఉన్నారని, ప్రతిరోజు 30 నుండి 40 కిలోమీటర్లు ఉదయాన్నే వచ్చి జిల్లా కేంద్రంలో శిక్షణ పొందడం, తిరిగి గ్రామాలకు వెళ్లడం విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్యార్థులు ఎదుర్కొంటున్న పరిశీలించాలని వారికి హనుమకొండ లోనే వసతి తో పాటు భోజన సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్రీడల ద్వారా విద్యా, మానసిక, శారీరక వికాసం కలుగుతుందని అన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలోపెట్టుకొని విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రీడా శిక్షణ కోసం హాజరవుతున్న విద్యార్థులకు వసతి, భోజన సౌకర్యం కల్పించాలని, నిరుపేద విద్యార్థులకు చేయూత అందిస్తే రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించి తెలంగాణ పేరును నిలబెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేడు హుజురాబాద్లో..కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**హాజరుకానున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



హుజురాబాద్ మే 2 జనతా న్యూస్: హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు జమ్మికుంట రోడ్డు లోని సాయి రూప గార్డెన్ లో జరుగుతుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్, రఘునాథరెడ్డి హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి గ్రామాల నుండి జమ్మికుంట హుజురాబాద్ మునిసిపాలిటీల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణం విషయమై సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# పురుమళ్ల శ్రీనివాస్ వ్యవహారాన్ని సీరియస్గా తీసుకున్నాం..





## పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్న పురుమళ్లపై తక్షణమే వేటు వేయండి..

## కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు నేతృత్వంలో పురుమళ్ల శ్రీనివాస్పై పీసీసీ అధ్యక్షుడికి 200 మంది కాంగ్రెస్ ముఖ్యనేతల ఫిర్యాదు..

## చర్యలు తీసుకుంటామని నేతలకు పీసీసీ అధ్యక్షుడి హామీ

కరీంనగర్ : గత నెల 28వ తేదీన కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్పై కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమళ్ల శ్రీనివాస్ పరోక్షంగా దూషణలకు దిగిన అంశంపై ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, పార్టీ పరిశీలకులు, ముఖ్యనేతల నుంచి నివేదిక తెప్పించుకొని తగిన చర్యలు తీసుకుంటామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలకు హామీ ఇచ్చారు. పార్టీ పరువు తీసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. పార్టీ పరువు బజారుకు ఈడ్చే వారిపై, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు.

కాంగ్రెస్లో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, బీజేపీ, బీఆర్ఎస్తో లోపాయికార ఒప్పందం చేసుకొని మంత్రి పొన్నం ప్రభాకర్పై దూషణలకు దిగుతూ, పార్టీ పరువు తీస్తున్న పురుమళ్లను శ్రీనివాస్ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు నేతృత్వంలో కరీంనగర్ జిల్లాకు 200 మంది కాంగ్రెస్ ముఖ్యనేతలు పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ముఖ్యనేతలు 200 మంది స్వచ్ఛందంగా మూకుమ్మడిగా సంతకాలు సేకరించి హైదరాబాద్ లోని గాంధీభవన్కు తరలివెళ్లారు. వెలిచాల రాజేందర్ రావు అధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు గాంధీభవన్లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ను కలిశారు. మంత్రి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పురుమళ్ల శ్రీనివాస్ను వెంటనే బహిష్కరించాలని, తద్వారా పార్టీని బలోపేతం చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా పురుమళ్ల వ్యవహారంపై పీసీసీ అధ్యక్షుడితో సుదీర్ఘంగా చర్చించారు. గత నెల 28వ తేదీన జరిగిన సమావేశంలో పురుమళ్ల మంత్రి పొన్నంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, దూషణలు, మంత్రిపై అక్కసు వెళ్లగక్కుతున్న వైనం.. ఆయనతో పార్టీకి జరుగుతున్న నష్టం.. తదితర అంశాలను ముఖ్యనేతలు మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. అన్ని విషయాలను పీసీసీ అధ్యక్షుడు ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలతో పీసీసీ అధ్యక్షుడు మాట్లాడారు. పురుమళ్ల వ్యవహారాన్ని పార్టీ నేతల నుంచి తెలుసుకున్నానని, వెలిచాల రాజేందర్ రావు తన దృష్టికి తీసుకొచ్చారని, పూర్తి వివరాలతో నివేదిక తెప్పించుకొని తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. మీరు ఏలాంటి ఆందోళన చెందవద్దు.. పార్టీలో అధిష్టానమే సుప్రీం.. వారి ఆదేశాలను పాటించాలని సూచించారు. బహిరంగంగా విమర్శలు చేస్తూ పార్టీ పరువు తీసే వారిని ఉపేక్షించమని, సీనియర్ నేత, మంత్రి పొన్నం ప్రభాకర్పై శ్రీనివాస్ వ్యక్తిగతంగా దూషణలకు దిగడం పద్ధతి కాదని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి సానుకూలంగా చర్చించుకుంటే బాగుంటుందని తెలిపారు. ఇలా వ్యవహరించడం బాగా లేదని, శ్రీనివాస్ తీరు సరిగా లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, మరో వైపు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు నేతలకు సూచించారు.

**పురుమళ్ల పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారు..**

పురుమళ్ల శ్రీనివాస్ వ్యవహారం రోజు రోజుకు శృతి మించుతున్నదని, బీజేపీ, బీఆర్ఎస్తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకొని పార్టీలోనే ప్రతిపక్ష నేతలాగా వ్యవహరిస్తున్న తీరు విస్మయం కలుగుతున్నదని పీసీసీ అధ్యక్షుడి దృష్టికి కాంగ్రెస్ నేతలు తీసుకొచ్చారు. కరీంనగర్లో కాంగ్రెస్ పరిస్థితి దారుణంగా మారిందని, శ్రీనివాస్ వ్యవహరిస్తున్న తీరుతో పార్టీ పెద్దలే తలలు పట్టుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గత నెల 28వ తేదీ సోమవారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సన్నాహక సమావేశం జరిగిందనీ, దీనికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, పార్టీ పరిశీలకులు, ఇతర ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని వివరించారు. పురుమళ్ల శ్రీనివాస్ కుట్రపూరితంగా అలజడి సృష్టించేందుకు హాజరై మంత్రి పొన్నంపై పరోక్షంగా దుర్భాషలాడారని పేర్కొన్నారు. సమావేశానికి వచ్చిన ఏఐసీసీ కార్యదర్శి, పరిశీలకులు, పార్టీ పెద్దల ముందే పార్టీ లైన్ దాటి తమరిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. దీంతో అక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే శ్రీనివాస్పై తిరగబడ్డారని తెలిపారు. ఇప్పటికే పార్టీ పెద్దలు ఆయనకు రెండు సార్లు షోకాజ్ నోటీస్ అందించారని, అయినా ఆయనపై ఏలాంటి చర్య మాత్రం తీసుకోలేదనీ, పట్టపగ్గాల్లేకుండా నీచంగా పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారని విన్నవించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్కు శ్రీనివాస్ అమ్ముడు-పోయారని ఫిర్యాదు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్తో లోపాయికార ఒప్పందం చేసుకొని పార్టీకి నష్టం చేకూరుస్తున్నారని, ఇలాంటి వ్యక్తిని వెంటనే పార్టీ నుంచి తక్షణం సస్పెండ్ చేయాలని కోరారు. లేకపోతే కరీంనగర్లో పార్టీకి భవిష్యత్ ఉండదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్, పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జనద్ రహమాత్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహన్, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ పురం రాజేశం, జిల్లా గౌడ్ సంఘ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ కార్పొరేటర్లు, నాయకులు ఆకుల నరసన్న నర్మదా, కోటగిరి భూమా గౌడ్, గంట కళ్యాణి శ్రీనివాస్, మల్లికార్జున రాజేందర్, పడిశెట్టి భూమయ్య, పత్తెమ్ మోహన్, మాచర్ల ప్రసాద్, మాజీ ఎంపీపీ సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, జక్కని ఉమాపతి బొమ్మ ఈశ్వర్ గౌడ్, బోనాల మురళి, గడ్డం శ్రీరాములు, మాచర్ల అంజయ్య గౌడ్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, బత్తిని చంద్రయ్య, అనరాసు కుమార్, కుంబాల రాజ్ కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి ఎమ్మెల్యే ఆన్ వీల్స్

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.**




జనత న్యూస్ బెజ్జంకి : మానకొండూరు ప్రజలకు సేవ చేస్తూ వారి సమస్యలు పరిష్కరిస్తూ, నిరంతరం వారి వెంట ఉండాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ వంటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు శుక్రవారం బెజ్జంకి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆన్ వీల్స్ ప్రమోట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఇక ముందు వారి వారి సమస్యలు చెప్పుకోవడానికి క్యాంపు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఇకముందు ఉండదన్నారు. వారానికి మూడు రోజులపాటు అధికారుల బృందంతో ఆయా గ్రామాల ప్రజల వద్దకు వెళ్తామని, అధికారుల సమక్షంలో ప్రజాల సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. అనంతరం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ మరియు మండలాధికారులతో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. అనంతరం మండల కార్యాలయం ప్రక్కన నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణ సముదాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్, ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చెప్యాల శ్రీనివాస్,పులి సంతోష్,అక్కర వేణి పోచయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, రా సూరి మల్లికార్జున్, బైర సంతోష్ , పర్ష సంతోష్ , రావుల నరసయ్య, గుడెల్లి శ్రీకాంత్, మిట్టపల్లి చిన్నారెడ్డి, బోనగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యార్థులు శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి

**తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**







కరీంనగర్, జనతా న్యూస్: జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ విద్యాసంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకుని రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అల్ఫోర్స్ విద్యా సంస్థ సహకారంతో రామడుగు మండలం వెదిర గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణ ఇస్తున్నారు. శిక్షణలో మెరిట్ సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చే విధంగా ప్రైవేటు యాజమాన్యాలతో గతంలో ఒప్పందం కుదుర్చుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సైతం అన్ని రంగాల్లోనూ రాణించాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా అల్ఫోర్స్ విద్యాసంస్థ ప్రభుత్వ విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణ ఇస్తోందని తెలిపారు. గత నెల 24 నుండి శిక్షణ ప్రారంభమైందని తెలిపారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించి శిక్షణకు పంపించాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో టాలెంట్ ఉందని అన్నారు. వారికి అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థి దశ నుండే వివిధ పోటీ పరీక్షలకు హాజరవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్యపై అవగాహన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, తాసిల్దార్ రాజేశ్వరి, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, జనతా న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సీతారాంపూర్ లోని ఐ.వి.వై పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించాలన్న ఉద్దేశంతో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఐ. వి. వై పాఠశాల సహకారంతో 40 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 30 రోజుల పాటు కంప్యూటర్ అప్లికేషన్స్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు వస్తే మరో బ్యాచిలో శిక్షణ ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో థియరీ, ప్రాక్టికల్స్ పై దృష్టిపెట్టి విజయవంతంగా కోచింగ్ పూర్తి చేయాలనీ సూచించారు. ఇప్పుడు నేర్చుకున్న నైపుణ్యం భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఐ.వి.వై స్కూల్ చైర్మన్ పసుల మహేష్, కో చైర్మన్ శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# క్రీడలు విద్యార్థుల్లో శారీరక మానసిక వికాసాన్ని కలిగిస్తాయి

**హుజురాబాద్ కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్**




హుజురాబాద్, మే 2 జనతా న్యూస్: విద్యార్థుల్లో క్రీడలు మానసిక శారీరక వికాసాన్ని కలిగిస్తాయని, అలాగే నాయకత్వ లక్షణాలు పెంచుతాయని హుజురాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉంటున్నారని అందువల్ల వారిలో స్నేహ భావం తగ్గుతోందని అన్నారు. క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని, సమాజంలో ఒకరితో మరొకరు సమన్వయం చేసుకోవడం పెరుగుతుందని అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పిల్లల్లో మార్పుల కోసం వేసవి క్రీడా శిబిరం లాంటి మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. దీనివల్ల పిల్లల్లో మంచి భావాలు పెరుగుతాయని మంచి భావాలు కలిగిన పిల్లలు పెద్దవారైతే మంచి పౌరులుగా మారుతారని అన్నారు. హుజురాబాద్ ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు క్రీడలను నేర్చుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హాకీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ... క్రీడలు పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంచుతాయన్నారు. సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్రావు మాట్లాడుతూ... ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్లాస్టిక్ వల్ల భవిష్యత్ తరాలు ఇబ్బందులు పడతాయని అన్నారు. హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు తోట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి క్రీడా ఉచిత శిక్షణా శిబిరానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. హాకీ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.... వేసవి శిక్షణా శిబిరంలో తమ పిల్లలకు వారికి నచ్చిన ఆసక్తి ఉన్న క్రీడల లో శిక్షణ ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. మునిసిపల్ కమిషనర్ కే . సమ్మయ్య మాట్లాడుతూ.... హుజురాబాద్ మునిసిపాలిటీని ప్రజల సహకారంతో సుందర పట్టణంగా తయారు చేయడం జరుగుతుందని ఇంతే కాకుండా పిల్లలను సైతం సెలవుల్లో వారిలో దాగివున్న క్రీడా స్ఫూర్తిని బయటికి తీసుకొని రావడానికి ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ రిటైర్డ్ ఎంఈఓ రామ్ కిషన్ రాజు, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ డాక్టర్ నవీన్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సొల్లు సారయ్య సలహాదారు కొన్ని రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి

**అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు పెన్నులు,పెన్సిళ్లు తీసుకురావొద్దు**

**పరీక్షా కేంద్రంలోనే అభ్యర్థులకు పెన్నులు అందజేత**

**ఈ నెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్ష పై అభ్యర్థులకు పలు సూచనలు చేసిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, జనతా న్యూస్:ఈ నెల 4వ తేదీన(ఆదివారం)నీట్ పరీక్ష జరగనుందని, పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అనుమతిస్తారని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించి పరీక్ష రాసే అభ్యర్థులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నీట్ పరీక్ష నిర్వహణకు కరీంనగర్ జిల్లా పరిధిలో 7 పరీక్షా కేంద్రాలు కేటాయించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులు ప్రవేశించేందుకు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు అనుమతిస్తారని పేర్కొన్నారు. నియమిత సమయం దాటిన తర్వాత విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేనందున అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష గదికి వెళ్లే ముందు బయోమెట్రిక్ అటెండెన్స్, రిజిస్ట్రేషన్, తనిఖీ ప్రక్రియ ఉంటుంది కాబట్టి మధ్యాహ్నం1:30 లోగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డులో ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అడ్మిట్ కార్డుకు అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అప్డేటెడ్ ఆధార్ కార్డును తీసుకురావాలన్నారు. లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐడి ప్రూఫ్ ను అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి తీసుకురావాలన్నారు. దివ్యాంగులు ధ్రువీకరించిన సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు పెన్సిళ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు పెన్నులను అందజేయడం జరుగుతుంద న్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీట్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. 0878-2997247 టోల్ ఫ్రీ నెంబర్లు సంప్రదించాలని తెలిపారు.

# గుజరాత్ ఘన విజయం

## కీలక మ్యాచ్‌లో చేతులెత్తేసిన సన్ రైజర్స్

కీలక మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు చేతులెత్తేసింది. తప్పకుండా గెలవాల్సిన మ్యాచ్‌లో గుజరాత్ చేతిలో ఘోర పరాభవం పాలైంది. శుక్రవారం రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ మైదానం వేదికగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు ఘన విజయం సాధించింది. 38 పరుగులు తేడాతో గెలుపొందింది. దీంతో దాదాపు హైదరాబాద్ జట్టు ఇంటిబాట పట్టినట్లు తెలుస్తోంది. ఇక టాస్ ఓడి ముందుగా గుజరాత్ జట్టు బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లతో సహా టాప్ ఆర్డర్ మొత్తం అదరగొట్టారు. సాయి సుదర్శన్ (48), శుభ్‌మన్ గిల్ (76), జాస్ బట్లర్ (64), వాషింగ్టన్ సుందర్ (15) రాణించి జట్టుకు భారీ స్కోర్ అందించారు. మొత్తంగా 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 224 పరుగులు చేశారు. సన్ రైజర్స్ బౌలర్లలో జయదేవ్ ఉనద్కత్ మూడు వికెట్లు, పాట్ కమ్మిన్స్, జీషన్ అన్సారీ తలో వికెట్ తీశారు. గిల్‌ను హర్షల్ పటేల్ రన్ అవుట్ చేశారు.

ఇక 225 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు వచ్చిన సన్ రైజర్స్ ఓపెనర్లు బాగానే రాణించారు. ట్రావిస్ హెడ్ (20) స్వల్ప స్కోరుకే అవుట్ అవగా, అభిషేక్ (74) హాఫ్ సెంచరీతో రాణించారు. ఆ తర్వాత వచ్చిన క్లాసెన్ (23), అనికేత్ వర్మ (3), ఇషాన్ కిషన్ రెడ్డి (13), మెండీస్ (0), నితీష్ కుమార్ రెడ్డి (21), కమ్మిన్స్ (19) పరుగులతో చివరివరకూ పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది. మొత్తంగా 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 186 పరుగులకే పరిమితం అయ్యారు. గుజరాత్ బౌలర్లలో సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో రెండు వికెట్లు తీయగా, ఇషాన్ శర్మ, కోటేజ్ తలో వికెట్ తీశారు.







## గర్ల్ ఫ్రెండ్‌ను పరిచయం చేసిన ధానవ్



భారత మాజీ విధ్వంసక ఓపెనర్ శిఖర్ ధావన్ తన ప్రేయసిని లోకానికి పరిచయం చేశాడు. ఐర్లాండ్ కు చెందిన సోఫీ షైన్ తన గర్ల్ ఫ్రెండ్ అని తాజాగా ఒక పోస్టులో ఆమెతో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేశాడు. దాని కింద మైలవ్ అని రాశాడు. దీంతో వీరిద్దరి మధ్య ఉన్న ఊహాగానాలకు చెక్ పడింది. గత చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా సోఫీతో కలిసి ధావన్ చమక్కుమన్నాడు. దీంతో ఆమె ఒక్కసారిగా టాక్ ఆఫ్ ద టౌన్ అయింది. ఆమె ఎవరా..? అని చాలామంది సెర్చ్ చేశారు. ఐర్లాండ్ కు చెందిన వ్యక్తి అని అప్పట్లోనే చాలామంది కనిపెట్టేశారు. అయితే దీనిపై ఇప్పటివరకు ధావన్ ఎలాంటి సమాధానం చెప్పలేదు. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో కూడా ఇదే విషయంపై ఒక ప్రశ్న ఎదురుకాగా, తెలివిగా ఆన్సర్ చెప్పిన ధావన్ సోఫీ గురించి వెల్లడించలేదు. తన రూంలో ఉన్న అత్యంత అందమైన వ్యక్తి తన గర్ల్ ఫ్రెండేనని చెప్పాడు. అయితే ఆమె పేరును వెల్లడించలేదు. అయితే తాజాగా తన గర్ల్ ఫ్రెండ్ గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రపంచానికి చాటేలా చేశాడు. గత చాంపియన్స్ ట్రోఫీకి ఐసీసీ తరపున అంబాసిడర్ గా నియామకమైన ధావన్.. దుబాయ్ లో ఉన్న భారత జట్టును కలుసుకునేందుకు వచ్చాడు. అప్పట్లో సోఫీ తళుక్కుమనగా, మిస్టరీ వుమెన్ అని ఆమె గురించి చాలా చర్చ జరిగింది. అప్పటి నుంచి దీనిపై ధావన్ సైలెంట్ గానే ఉన్నాడు. అయితే తాజాగా సోషల్ మీడియాలో పోస్టుతో దీనిపై ధావన్ క్లారిటీ ఇచ్చాడు. దీనిపై అటు సోఫీతోపాటు ఇటు క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ కూడా లైకిచ్చాడు. ఇక సోఫీ షైన్ కు ఇన్‌స్టాగ్రామ్‌లో 134%ఖ% ఫాలోవర్లు ఉండగా, లింక్డ్ఇన్ ప్రొఫైల్ ప్రకారం ఆమె 2018 నుండి నార్తర్న్ ట్రస్ట్ కార్పొరేషన్‌లో పని చేస్తోంది. ప్రస్తుతం ప్రొడక్ట్ కన్సల్టేషన్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. ఆమె ఐర్లాండ్‌లోని లిమెరిక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీని పూర్తి చేసింది. కాజిల్‌రాయ్ కాలేజీలో కూడా విద్యాభ్యాసం చేసింది. శిఖర్ ధావన్ 2012లో ఆస్ట్రేలియాలో నివసిస్తున్న ఆయేషాను వివాహం జరిగింది. 2023 అక్టోబర్‌లో ఢిల్లీ హైకోర్టు ధావన్- ఆయేషాకు విడాకులు మంజూరు చేసింది. ఈ జంటకు 2024లో కుమారుడు జోరావర్ పుట్టాడు. ధావన్ ఆగస్టు 2024లో అన్ని రకాల ప్రొఫెషనల్ క్రికెట్ నుండి రిటైర్మెంట్ అనౌన్స్ చేశాడు. అతను చివరిసారిగా 2024లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖూ%)లో బరిలోకి దిగాడు. ఇండియా తరపున చివరిగా డిసెంబర్ 2022లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డేలో ప్రాతినిధ్యం వహించాడు. తాజా పోస్టుతో ధావన్ ఫ్యూచర్ పై అతని అభిమానులు ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు.

## మళ్ళీ క్రికెట్ లో అడుగుపెట్టనున్న కపిల్ దేవ్!!



భారత క్రికెట్‌కు మరోసారి గర్వకారణమైన ఘట్టం ఎదురైంది. ఈసారి కొత్త రూపంలో 1983 ప్రపంచకప్ విజేత కెప్టెన్ కపిల్ దేవ్ తిరిగి క్రికెట్ ప్రపంచంలోకి అడుగు పెట్టనున్నారు. ఆయన రాబోయే 20 ముంబై లీగ్ 2025 సీజన్ కోసం సోబో ముంబై ఫాల్కన్స్ జట్టుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని వారాల ముందే ఈ ప్రకటన అధికారికంగా వెలువడింది. ప్రపంచ క్రికెట్‌లో గొప్ప ఆల్‌రౌండర్లలో ఒకరిగా పేరు పొందిన కపిల్ దేవ్, ఇప్పుడు తన అనుభవాన్ని, ప్రభావాన్ని ముంబై క్రికెట్‌కు అందించబోతున్నారు. ఈ సందర్భంగా కపిల్ దేవ్ మాట్లాడుతూ, "సోబో ముంబై ఫాల్కన్స్ తమ తొలి ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు వారితో కలిసి ఉండటం నాకు గౌరవంగా ఉంది" అంటూ భావోద్వేగంగా స్పందించారు. సోబో ముంబై ఫాల్కన్స్ యజమాని అమీత్ హెచ్ గధోక్ కూడా ఈ విషయంపై స్పందిస్తూ, కపిల్ దేవ్ జట్టులో చేరటం వల్ల వారి జట్టుకు గొప్ప ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. "అతని అద్భుతమైన వారసత్వం, అపారమైన అనుభవం జట్టుకు మార్గనిర్దేశక శక్తిగా మారుతాయి" అని పేర్కొన్నారు. 20 ముంబై లీగ్ మూడవ ఎడిషన్ ఈ నెల మే 26 నుంచి ప్రారంభమై జూన్ 8 వరకు ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే స్టేడియంలో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు మొత్తం 20 మ్యాచ్‌లలో తలపడనున్నాయి. ఇప్పటికే రోహిత్ శర్మను ఈ లీగ్‌కు బ్రాండ్ ఫేస్‌గా ఎంపిక చేయగా, సూర్యకుమార్ యాదవ్, అజింక్య రహానే, శార్దూల్ ఠాకూర్, శివం దుబే, పృథ్వీ షా వంటి భారత క్రికెట్ స్టార్ ప్లేయర్లు లీగ్‌ను మరింత రంజకంగా మార్చనున్నారు. ఈ టోర్నమెంట్ మొత్తం జియో హాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారమవుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులందరికీ ఇది ఒక క్రికెట్ పండుగగా మారనుంది. కపిల్ దేవ్ లాంటి దిగ్గజం మళ్లీ క్రికెట్‌కు దగ్గరయ్యారు అనడం సంతోషకరం. ఇది యువ క్రికెటర్లకు ప్రేరణగా నిలిచే అవకాశముంది.

## కోహ్లీ నన్ను పట్టించుకోలే.. అందుకే ఆర్సీబీని ఉతికారేశా!

### సూర్యకుమార్ యాదవ్




ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ తరపున సూర్యకుమార్ యాదవ్ మంచిగానే రాణిస్తూ జట్టు విజయాల్లో తనవంతు కీలక పాత్ర పోషిస్తున్నాడు. తాజాగా రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచులోనూ అదిరే ప్రదర్శన చేశాడు. 23 బంతుల్లో 4ఐ4, 3ఐ6 సాయంతో 48 నాటౌట్ పరుగులు చేశాడు. అయితే ఈ మ్యాచుకు ముందుకు తాను ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితిని చెప్పుకొచ్చాడు సూర్యకుమార్ యాదవ్. 2020-21 ఆస్ట్రేలియా పరిమిత ఓవర్ల పర్యటనకు తనను ఎంపిక చేయకపోవడం ఎంతగానో బాధించిందని అన్నాడు. అయితే ఈ పరిణామం.. తాను ఐపీఎల్‌లో అత్యంత చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడేందుకు ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నాడు. అబుదాబిలో ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో 43 బంతుల్లో 79 పరుగులు చేసిన సూర్య.. ఆ మ్యాచులో ముంబై ఇండియన్స్‌కు ఐదు వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందించాడు. దీని గురించి సూర్య మాట్లాడుతూ.. "అది ఎమోషనల్ నాక్. ఎందుకంటే మ్యాచ్‌కు కొద్ది రోజుల ముందు ఆస్ట్రేలియా పర్యటనకు జట్టును అనౌన్స్ చేశారు. ఈ టూర్ కోసం ఎన్నో ఏళ్లుగా సిద్ధమయ్యాను. దేశవాళీ సీజన్, ఐపీఎల్ కూడా బానే ఆడాను. కరోనా విరామ సమయంలో ఫిట్‌నెస్, మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాను. కచ్చితంగా టీ20 జట్టులో నాకు చోటు దక్కుతుందని భావించాను. నా చుట్టూ ఉన్న ఆటగాళ్లు, విదేశీ క్రికెటర్లు కూడా నేను ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్తాననే అనుకున్నారు. మానసికంగా నేను కూడా విమానంలో ఉన్నట్లు అనిపించింది. కానీ నేను సెలక్ట్ అవ్వలేదు. అది నన్ను ఎంతగానో బాధించింది. ఎక్కడ తప్పు జరిగిందో నాకు అర్థం కాలేదు." "దీంతో ఎవరితోనూ మాట్లాడలేదు. కొన్ని రోజులు విరామం తీసుకున్నాను. 2-3 రోజుల పాటు అదే ఆలోచించా. ప్రాక్టీస్ కూడా చేయలేదు. ఆ తర్వాత మళ్లీ మైదానంలోకి వెళ్లాను. అప్పుడు మహేల జయవర్ధనె, జహీర్ ఖాన్ కూడా నా పరిస్థితిని గమనించారు. ఆ తర్వాత కీరన్ పోలార్డ్ నా దగ్గరికి వచ్చాడు. ఆర్సీబీ మ్యాచ్‌కు ముందు వచ్చి ఇలా అన్నాడు. 'నాకు తెలిసి ఇదే సరైన వేదిక. భారత్ కెప్టెన్ కోహ్లీ కూడా ప్రత్యర్థి జట్టులోనే ఉన్నాడు. నీ స్థానం ఏంటో నిరూపించుకునేందుకు ఇదే సరైన సమయం' అని అన్నాడు." అని సూర్య వివరించాడు.

## సాయి సుదర్శన్‌ను జట్టులోకి తీసుకోవాలి

### భారత మాజీ క్రికెటర్, మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి

గుజరాత్ టైటన్స్ స్టార్ సాయి సుదర్శన్ ఐపీఎల్ 2025లో బ్యాట్‌తో అద్భుత ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంటున్న నేపథ్యంలో, భారత మాజీ క్రికెటర్ మరియు మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ఆయనను ఇంగ్లాండ్ పర్యటనకు భారత జట్టులో ఎంపిక చేయాలని సూచించారు. సాయి సుదర్శన్ మొదటినుండి ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటూ వస్తున్నాడు. ఇండియా 'ఎ' తరఫున పలు టూర్‌లలో ప్రదర్శన చూపించిన ఈ ఎడమచేతి బ్యాట్స్‌మన్, 2024-25 బార్డర్-గావాస్కర్ సిరీస్ తొలి టెస్ట్‌కి శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఎంపిక అవుతాడని ఊహించబడినప్పటికీ, ఆ సమయానికి సెలక్టర్లు దేవ్‌దత్ పదిక్కల్‌ను ఎంపిక చేశారు.ప్రస్తుతం 23 ఏళ్ల సాయి, గుజరాత్ టైటన్స్ తరఫున ఐపీఎల్ 2025లో 9 మ్యాచ్‌లలో 456 పరుగులు చేశాడు. అంతేకాకుండా, ఇంగ్లాండ్‌లో సరీ తరఫున కౌంటీ క్రికెట్‌లో కూడా అనుభవం సంపాదించాడు. సరీ తరఫున 5 మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో మొత్తం 281 పరుగులు చేశాడు. ఈ అనుభవం ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు అతన్ని మంచి అభ్యర్థిగా నిలబెడుతోంది.రవి శాస్త్రి ఐసీసీ రివ్యూలో మాట్లాడుతూ, "ఈ యువకుడిని నేను అన్ని ఫార్మాట్లలో చూడగలగాలని ఆశిస్తున్నాను. అతడి టెక్నిక్, ఎడమచేతి ఆటగాడిగా ఇంగ్లాండ్‌లో అతడి అనుభవం ఇవన్నీ చూస్తుంటే అతను నా జాబితాలో అగ్రస్థానంలో ఉంటాడు," అన్నారు.2025-27 వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా జూన్ నుంచి ఆగస్ట్ వరకు జరగనున్న ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. రవి శాస్త్రి, భారత జట్టులో ఎడమచేతి పేసర్ అవసరం ఉందని కూడా అభిప్రాయపడ్డారు. కెంట్ తరఫున కౌంటీ క్రికెట్ ఆడిన అర్షదీప్ సింగ్‌ను ఈ నేపథ్యంలో మంచి ఎంపికగా పరిగణించారు."నాకు ఒక ఎడమచేతి పేసర్ అవసరమవుతుంది. ఎవరైనా సరే, మంచి ఫార్మ్‌లో ఉన్న ఎడమచేతి బౌలర్‌ను జట్టులోకి తీసుకురావాలి. అర్షదీప్‌ను 'వైట్ బాల్ స్పెషలిస్ట్' అనే నిర్ణయం నాకిష్టం లేదు," అని శాస్త్రి వ్యాఖ్యానించారు. ఖలీల్ అహ్మద్ కూడా బాగా బౌలింగ్ చేస్తున్నాడని చెప్పారు. ఇంగ్లాండ్‌లో భారత్ చివరిసారి టెస్ట్ సిరీస్‌ను 2007లో ద్రావిడ్ నేతృత్వంలో గెలిచింది. ఇటీవల జరిగిన ఇంగ్లాండ్ పర్యటన 2-2తో ముగిసింది.








# స్పిరిట్ కోసం వంగా ముమ్మర యత్నాలు

ప్రభాస్ నటించబోయే సినిమాలలో సందీప్ రెడ్డి వంగాతో చేస్తున్న స్పిరిట్ కోసం అభిమానులు ఎదురు చేస్తున్నారు. ఇప్పటికే దర్శకుడు సందీప్ రెడ్డి వంగ ప్రీ ప్రొడక్షన్ వర్క్‌తో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం కొత్త నటీనటులను ఫైనల్ చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు ప్రభాస్ ఫౌజీ. రాజసాబ్ షూటింగ్స్ పూర్తి చేసేలా జెట్ స్పీడ్‌లో ఉన్నాడు. వీలైనంత త్వరగా స్పిరిట్‌ను సెట్స్ పైకి తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నాడు వంగా .ఈ సినిమాలో ఫస్ట్ టైం పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు ప్రభాస్. కానీ ఇప్పుడు ఈ సినిమాపై రకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రభాస్ ముందుగా రాజాసాబ్, ఫౌజీ సినిమాలను ఫినిష్ చేసి ఆ తర్వాత ప్రశాంత్ వర్మ సినిమా స్టార్ట్ చేస్తాడని ఆ వెంటనే నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో కల్కి 2 చేసి లైన్ లోనే సలార్ 2 ను కూడా చేసేలా ప్లానింగ్ జరుగుతోందట. ఇవన్నీ ఫినిష్ అయ్యాకే సందీప్ రెడ్డి వంగతో స్పిరిట్ ఉంటుందని టాక్ నడుస్తోంది. అయితే ఇవన్నీ ఫేక్ అని విశ్వసనీయ సమాచారం. సందీప్ రెడ్డి వంగా మరే ఇతర సినిమాలు చెయట్లేదు. ఇటీవల ఆయన కథ చెప్పడానికి రెండుసార్లు చెన్నైకి వెళ్లి విజయ్ సేతుపతితో చర్చించారు. ప్రస్తుతం సేతుపతి గ్రీన్ సిగ్నల్ కోసం సందీప్ ఎదురు చూస్తున్నారు. అలాగే ఈ సినిమాకు సంబంధించి మ్యూజిక్ సిట్టింగ్ చాలా కాలం క్రితం ప్రారంభమయ్యాయి. మరోవైపు లొకేషన్స్ వేటకూడా కొనసాగిస్తున్నాడు సందీప్. అందులో భాగాంగానే 4 స్థానాలను ఖరారు చేశారని కూడా తెలిపారు.

# నటనకు గుడ్‌బై చెప్పేస్తానేమో: అజిత్



కోలీవుడ్ స్టార్ హీరో, పద్మ భూషణ్ అజిత్ కుమార్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. ఆయన నటించిన చాలా సినిమాలు తెలుగులో రిలీజై ప్రేక్షకులని ఎంతగానో అలరించాయి. ఇటీవల అజిత్ సినిమాల కన్నా కూడా మోటార్ రేసింగ్ పై ఎక్కువగా దృష్టి సారించాడు. మోటర్ రేసింగ్‌లో తల ఎన్నిసార్లు గాయపడ్డా కూడా దానిని వీడడం లేదు. అయితే తాజాగా ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు అభిమానుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎప్పుడు నటన నుండి వైదొలుగుతానో తెలియదు. బలవంతంగా వీడాల్సి రావచ్చు. నేను ఏ విషయాన్నైన కూడా తేలికగా తీసుకోకూడదు అనుకుంటు-న్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో, అప్పుడు వైదొగలగక తప్పదు. ఒకవేళ నన్ను అంతా ఆదరిస్తున్నప్పుడే తప్పుకుంటానేమో. జీవితం చాలా విలువైనది. నేను నా కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. నా స్నేహితులు క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ ఏంటో అర్థమవుతుంది. సమయాన్ని వృథా చేయకుండా నా లైఫ్‌లోని ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలని అనుకుంటున్నా అని అజిత్ అన్నారు. తాను యాక్సిడెంటల్ స్టార్ అని అన్నాడు. రంగుల ప్రపంచంలో భాగం కావాలని తాను ఎప్పుడూ ఎ÷-లాన్ చేసుకోలేదని అనుకోకుండా నటు-డయ్యానంటూ అజిత్ అన్నారు. నటనపై ఎప్పుడు దృష్టి పెట్టలేదు. యాక్సిడెంటల్ స్టార్‌ని నేను. స్కూల్ చదువుల తర్వాత ఆటోమొబైల్ రంగంలో పని చేసాను??? అని అజిత్ తెలిపారు. 18 ఏళ్లు ఉన్నపుడు రేసింగ్ స్టార్ట్ చేశాను. రేసింగ్ ఖర్చుతో కూడుకున్న పని అవ్వటంతో మా అమ్మానాన్నలు ఆర్థికంగా నాకు అంతగా సపోర్ట్ చేయలేకపోయారు. అయిన నేను వెనక్కి తగ్గలేదు. ఓ రోజు నేను రేస్ ట్రాకులో ఉండగా.. మోడల్ కోఆర్డినేటర్ నా దగ్గరకు వచ్చి మోడలింగ్‌లో ఆసక్తి ఉంటే తనను కలవమని ఓ కార్డ్ ఇచ్చి వెళ్లాడు. రేసింగ్ కోసం డబ్బులు వస్తాయి కాబట్టి ఓకే చెప్పాను. మోడలింగ్‌లో వచ్చిన డబ్బుల్ని రేసింగ్ కోసం వాడేవాడిని. ఓ సారి తెలుగు సినిమా ఆడిషన్‌కు కాల్ రాగా, నాకు తెలుగు రాదు కాబట్టి నేర్చుకున్నా. మా కుటు-ంబానికి సినిమాలతో అస్సలు సంబంధం లేదు కాబట్టి వారు భయపడ్డారు. వారికి నచ్చజెప్పి సినిమాల్లోకి వెళ్లా. వ్యాపారంలో బాగా దెబ్బతినటం వల్ల నేను సినిమాల్లోకి వచ్చాను.. నా యాస కారణంగా కూడా చాలా విమర్శలు కూడా ఎదుర్కొన్నాను. పట్టు-దలతో అన్నిటిపై పట్టు- సాధించాను. సినిమాల విషయంలో ఎంతో నిజాయితీగా ఉన్నాను అంటూ అజిత్ పేర్కొన్నారు.



# టాప్ లెస్ ఫోజులో గుబులు రేపిన సోనమ్

ఈ భూప్రపంచంలో ఎన్నో సంస్కృతులు, ప్రాంతాన్ని బట్టి, దేశాన్ని బట్టి.. భాష వేషం సంస్కృతి ప్రతిదీ మారిపోతాయి. అలాగే ఈజిప్షియన్ కల్చర్ లో అత్యంత పురాతనమైన సంస్కృతి.. అక్కడి సమాధులు నిర్మాణాలు, వాటి వెనక కథలు ప్రజల హృదయాల్లో పాతుకుపోయాయి. మమ్మీ, మమ్మీ 2 సినిమాలు ప్రపంచవ్యాప్తంగా విడుదలై సంచలన విజయం సాధించడం వెనక ఈజిప్ట్ కల్చర్ లో దాగి ఉన్న పురాణేతిహాస కథలు, పాత్రల యూనివర్సల్ అప్పీల్ ఒక కారణం అనడంలో సందేహం లేదు.

చూస్తుంటే, ఇక్కడ భారతీయ ఫ్యాషనిస్టా సోనమ్ కపూర్ ఈజిప్ట్ టోంబ్ నుంచి నిదుర లేచిన మమ్మీ లా కనిపిస్తోంది. ఆ నుదుటిన భారీతనం నిండిన పాపిడి బొట్టులాంటి ఆ హారం.. ఇన్నర్ ఏదీ ధరించకుండా డ్యాషింగ్ టాప్ లెస్ ఫోజుతో సోనమ్ తాజా ఫోటోషూట్ లో కట్టి పడేసింది. 39ఏళ్ల బ్యూటీ గ్లామర్ క్వీన్ ని తలపించింది. ఈ లుక్ చూడగానే గోల్డెన్ గాళ్ సోనమ్ అదిరిపోయింది అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. సోనమ్ కపూర్ అందాల ప్రదర్శన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ ఫ్యాషనిస్టా 14వ సారి వోగ్ ఇండియా కవర్ గర్ల్‌గా మెరుపులు మెరిపించింది. మేకప్ ఆర్టిస్ట్ నమ్రతా సోని సోనమ్ లుక్ ని డిజైన్ చేయగా, అది తన స్థాయిని అమాంతం పదింతలు పెంచింది. ఈ రూపం కోసం ఎంపిక చేసుకున్న మేకప్, వస్త్రాభరణాలు ప్రతిదీ వేటికవే ప్రత్యేకం. సోనమ్ కపూర్ గోల్డెన్ గర్ల్ స్టైల్, గ్లామ్ అవతార్ యువతరం హృదయాలను సున్నితంగా టచ్ చేసింది. వీరే ది వెడ్డింగ్, ఏకే వర్సెస్ ఏకే, బ్లైండ్ వంటి చిత్రాలలో నటించాక, సోనమ్ నటనకు దూరంగా ఉంది. ప్రస్తుతం భర్తతో కలిసి విదేశాల్లో వ్యాపారాలను చక్కదిద్దుకుంటోంది.



# అనుష్క ఇదేం కరెక్ట్ కాదమ్మి..!

స్వీటీ అనుష్క ఘాటి సినిమా కోసం ఆమె ఫ్యాన్స్ కళ్లు కాయలు కాచేలా వెయిట్ చేస్తున్నారు. క్రిష్ డైరెక్షన్లో తెరకెక్కుతున్న ఈ సినిమా అసలైతే ఏప్రిల్ సెకండ్ హాఫ్ రిలీజ్ చేయాలని అనుకున్నారు కానీ సినిమా పూర్తి కాకపోవడంతో వాయిదా వేశారు. యువి క్రియేషన్స్ బ్యానర్ లో రూపొందుతున్న ఘాటి సినిమా విషయంలో మేకర్స్ నుంచి కూడా ఎలాంటి అప్డేట్స్ రావట్లేదు. నిశ్శబ్దం తర్వాత నాలుగేళ్లు గ్యాప్ ఇచ్చిన అనుష్క లాస్ట్ ఇయర్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టిలో నటించింది. ఆ సినిమా సక్సెస్ అయినా కూడా అనుష్క మళ్లీ వరుస సినిమాలు చేయట్లేదు. అనుష్క ఎందుకు ఇలా చేస్తుంది అనుకోవడం ఫ్యాన్స్ వంతు అయ్యింది. పోనీ కమిటైన క్రిష్ ఘాటి సినిమాకైనా అడిగిన డేట్స్ ఇస్తుందా అంటే సినిమా ఎప్పుడు పూర్తవుతుందా అన్నట్టుగా ఉందట. అనుష్క ఇంట్రెస్ట్ లేకుండానే సినిమాలు చేస్తుందా అనుకుంటున్నారు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా అదరగొట్టిన అనుష్క కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ సినిమాలను చేస్తూ వచ్చింది. అరుంధతి, రుద్రమదేవి లాంటి సినిమాలు చేయాలంటే అనుష్క వల్లే అవుతుందని ప్రూవ్ చేసుకుంది. ఐతే బాహుబలిలో కూడా ఆమె తన అందంతో మెప్పించింది. ఐతే తన లుక్స్ వైజ్ ఇంకా ఇదివరకులా లేదన్న కారణం చేతనే అనుష్క సినిమాలు చేయట్లేదు. ఐతే క్రిష్ సినిమా ఎలాగు చివరి దశకు వచ్చింది కాబట్టి దాన్ని పూర్తి చేసి నెక్స్ట్ ఏం చేయాలి అన్నది చూస్తుందట. ఘాటితో పాటు అనుష్క ఒక మలయాళ సినిమాకు కూడా సైన్ చేసింది. ఆ సినిమా ఎంతవరకు వచ్చిందో కూడా తెలియాల్సి ఉంది. అనుష్క ఎందుకు ఇలా చేస్తుంది.. ఆమె కెరీర్ గ్యాప్ కి అసలు రీజన్స్ ఏంటన్నది తెలియాల్సి ఉంది. ఘాటి సినిమా టీజర్ తో సర్ ప్రైజ్ చేసిన అనుష్క మళ్లీ తిరిగి ఫాంలోకి వస్తుందని అనుకున్నారు. కానీ సినిమాని లేట్ చేస్తూ ఆడియన్స్ లో ఉన్న ఇంట్రెస్ట్ ని కోల్పోయేలా చేస్తున్నారు. ఘాటి పూర్తైతే కానీ అనుష్క నెక్స్ట్ సినిమాల గురించి అప్డేట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది. తెర మీద అనుష్కని మిస్ అవుతున్న ఆమె ఫ్యాన్స్ మాత్రం ఎప్పుడొచ్చినా ఆమెను ఎంకరేజ్ చేసేందుకు రెడీగా ఉన్నారు. ఘాటి తర్వాత అనుష్క సినిమాలు చేసినా కాస్త స్పీడ్ గా చేస్తే బాగుంటుందని అంటున్నారు.



# శ్రీనిధి మొత్తానికి కొట్టేసిందిగా..!

హీరోయిన్ గా ఛాన్స్ రావడం ఒక ఎత్తైతే కెరీర్ ని సక్సెస్ పాత్ లో నడిపించడం అనేది చాలా ఇంపార్టెంట్. ఈ క్రమంలో కొందరు భామలు ఎంత ఊపు మీద వచ్చారో అదే ఊపులో బయటకు వెళ్తారు. ఐతే కెరీర్ ని కన్ సిస్టెంట్ సక్సెస్ లను మెయిన్ టైన్ చేయాలంటే చాలా ఫోకస్ గా ఉండాలి. ఒకటి రెండు సినిమాలు చేసి ఆ తర్వాత ఇష్టం వచ్చినట్టుగా చేస్తే జనాలు కూడా పట్టించుకోవడం మానేస్తారు. ఫ్లాప్ పడిన తర్వాత ఎప్పుడెప్పుడు సక్సెస్ వస్తుందా అనే హోప్ తో పనిచేస్తుంటారు. పాన్ ఇండియా హిట్ కొట్టినా సరే ఒక ఫ్లాప్ పడితే మాత్రం రిస్క్ లో పడినట్టే. తిరిగి హిట్ కొట్టేదాకా కాస్త కంగారు ఉంటుంది. ఐతే అలాంటి ఒక సందర్భం నుంచి హిట్ తో ట్రాక్ లోకి వచ్చింది శ్రీనిధి శెట్టి. కె.జి.ఎఫ్ లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలో హీరోయిన్ గా నటించిన ఈ అమ్మడు ఆ సినిమాల్లో క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంది. కె.జి.ఎఫ్ 1, 2 హిట్ తర్వాత వెంటనే ఐదారు ఛాన్స్ లు పట్టేస్తుందని అనుకున్నారు. కానీ అది కుదరలేదు. బహుశా అమ్మడే కావాలని తనకు నచ్చిన కథ కోసం వెయిట్ చేసి ఉండొచ్చు. ఐతే కె.జి.ఎఫ్ తర్వాత ఏరి కోరి చియాన్ విక్రమ్ తో కోబ్రా సినిమా చేసింది శ్రీనిధి శెట్టి.

ఆ సినిమా ఫలితం అమ్మడికి షాక్ ఇచ్చింది. సూపర్ హిట్ కథలను వదిలి విక్రం సినిమా అయితే వర్క్ అవుట్ అవుతుంది అనుకున్న అమ్మడికి మైండ్ బ్లాక్ అయ్యింది. అందుకే మళ్లీ డైలమాలో పడింది. ఐతే తెలుగు నుంచి ఇదివరకు వచ్చిన ఛాన్స్ లు కాదన్న ఈ బ్యూటీ సిద్ధు జొన్నలగడ్డతో తెలుసు కదా సినిమాకు ఓకే చెప్పింది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com